# నాయనమ్మ

**శ్రీమతి ఆదుర్తి బాల**

సాయంకాలం వీధులో పిల్లలంతా ఆడుకుంటున్నారు. వాళ్ళ ఆటలుచూస్తూ వీధులో నుంచున్నా. నిజంగా బాల్యదశ ఎంతసుఖమైనది. అప్పుడున్న ఆనందం, శాంతి, సౌఖ్యం అసలింక జీవితంలో లేనేలేవు అని అనుకుంటున్నా. ఇంతలోనే పద్మ "అక్కా," మరేం, ఏనాదిలక్ష్మి పడిపోయింది ఒంటినిండా దెబ్బలే" అంటూ రివ్వున యింట్లోకెళ్లి కొబ్బరినూనెసీసా పుచ్చుకుని పరుగెత్తింది. పిల్లలమనస్సు ఎంత సున్నితమైనది "నిజంగా నా పద్మే" అంటూ వీధిఅరుగు మీదకెళ్లి చూస్తున్నా. పద్మ దానివంటి నిండా నూనెరాసింది. పిల్లలంతా కలసి దాన్ని మెల్లిగా లేవదీసి వాళ్ళయింటికి తీసుకెడుతున్నారు. పిల్లల్లో ఎంత జాలుంది, వీళ్ళు, వాళ్లు అని లేదుకదా, పెద్దవాళ్ళయితే అది ఏనాద్ది, మనము ముట్టుకోకూడదని వచ్చేస్తారు. అంతేకాని "అయ్యో పడ్డావా" అనేనా అనరు. పిల్లల్ని నిజంగా పెద్దవాళ్లే పాడుచేస్తున్నారు. ఆచారముల పేరుతో వాళ్ళలోని జాలి, ప్రేమస్వభావాలను నాశనం చేస్తున్నారు. అని అనుకుంటున్నా. ఇంతలో నాయనమ్మవచ్చి "ఏమిటే పద్మ అంటూంది" అంది. "ఏంలేదు నాయనమ్మా ఏనాదిలక్ష్మి పడిందిట చెప్పటానికొచ్చింది" అన్నా. "ఊ (హుం)" అంటూ వెళ్లింది నాయనమ్మ. ప్రసంగం చప్పున ముగిసిందని సంతోషపడ్డా. ఇంతలో పద్మ వచ్చి" అక్కా మరేం, లక్ష్మి పడిపోయింది..." అని ఏదో చెప్పబోతూంటే "ఉస్ నాయనమ్మఉంది" అన్నా. పద్మ నిమ్మళంగా అంతాచెప్పింది. మోకాలు మీద చర్మంఅంతా చెక్కుకుపోయిందట పాపం అనుకున్నా.

అది వేసంకాలము. అందుకని అందరము డాబామీదే పడుకునేవాళ్ళం, మేమంతా డాబామీదే కూర్చున్నాం. అన్నంతిని. పద్మకి అస్తమానులక్ష్మే గొడవే, నాయనమ్మ విసుక్కుని "అస్తమాను ఏనాదివాళ్ళమాట తలపెడితే పాపం వస్తుంది" అంది. "పాపం, అంటే ఎల్లాగుంటుంది నాయనమ్మా" అన్నాడు మా క్రిష్ణ. "పాపంఅంటే తెలీదా, ఓరి చవటా! పాపంఅంటే అదొక గాలిస్వరూపము, పెద్ద, పెద్ద, గోళ్లు, కోరలుకలిగి చాల భయంకరంగా ఉంటుంది. అస్తమాను ఏనాదివాళ్ళ మాటలుతలపెడితే పాపం దానిగోళ్లుపెట్టి పీకుతుంది తెలుసా" అంది. "బాబోయ్" అంటూ క్రిష్ణ ముసుకు తన్ని పడుకున్నాడు. ఇల్లాగే పిల్లలకి పిరికితనం నేర్పడమనుకున్నా, కాని ఏంచెయ్యను! నాయనమ్మ మాటకి సమాధానం చెపితే ఇంకేమన్నా ఉందా. నాన్న కొరడాతీసుకుంటారు. మళ్ళీ మొదలెట్టింది నాయనమ్మ "పద్మా. నువ్వా లక్ష్మిని ముట్టుకోలేదుకదా." అంది. పద్మ నిజంచెప్పడానికి తడబడుతోంది. క్రిష్ణ నిజంచెప్పబోతుంటే వాడినోరు గట్టిగా నొక్కాను. వాడు కిక్కురుమనకుండా పడుకున్నాడు. "ముట్టుకుంటే ఏం నాయనమ్మా అందిపద్మ. "ఓసీ, ముట్టుకుంటే ఏమీఅంటావేమే ఇంకేమన్నాఉందా ముందర నీకు ప్రాయశ్చిత్తముచెయ్యాలి. ఇంట్లోఉన్న సామానంతా తడపాలి. మనమంచి, మర్యాదా, అంతా మంటకలవవలసిందే" అంది. "ప్రాయశ్చిత్తమంటే ఏమిటి నాయనమ్మా?" అన్నాడు మా క్రిష్ణ ముసుగులోంచే. "ప్రాయశ్చిత్తమంటే లెంపలేసుకుని నూటపాతిక గుంజీలు తీయడంరా, మొన్న బళ్ళో మాశ్ళేదు సుబ్బారావు చేస్తుంటే అదేమిటంటే ప్రాయశ్చిత్తమని చెప్పారుకదూ మేష్టారు" అంది పద్మ. "అదికాదే చవట పెద్దమ్మరా! అట్ల గరిటికాల్చిబాగ, నాలికమీద వాత పెట్టడం ప్రాయశ్చిత్తమంటే" అంది నాయనమ్మ. "బాబోయ్. వాతే"అన్నారు పిల్లలిద్దరూ, "ఊఁ ఏమిటనుకున్నావు లేకపోతే ఆవుపేడ తినాలంది" నాయనమ్మ. "ఛీ, ఆవుపేడా" అన్నారు పిల్లలు. నాకు చాలఅసహ్యం వేసింది నాయనమ్మ మాటలు వింటూంటే. పాపం అమాయకులైన పిల్లల హృదయాలలో ఈలాగే పిరికిమందు నూరిపోస్తారు పెద్దవాళ్లు. పిల్లలు పెద్దయినా పిరికితనంపోదు. అప్పుడు మళ్లా ఆ పెద్దవాళ్లే "మా అబ్బాయికిభయం. వీడేకాదు. వీడినాన్న, తాత, ముత్తాతఅంతా యింతే నమ్మా" అంటారు. అనుకుంటున్నా. యింతలో "ఎంత పేడతినాలి నాయనమ్మా" అంటున్నాడు మా క్రిష్ణ. "ఎంతేమిటి కొబ్బరికాయంత" అంది నాయనమ్మ నవ్వుతూ. "అమ్మయ్యో కొబ్బరికాయంతే" అన్నారు పిల్లలు. వాళ్లు చాల భయపడిపోయారు." అయితే, నాయనమ్మా ఏనాదిదాన్ని ముట్టుకువచ్చి అన్నీ ముట్టుకుంటే, తడపాలన్నావుకదా! మరి, పరుపులు పందిరిమంచాలు బీరువాలు, అందులో బొమ్మలు నాన్న కాగితాలు అన్నీ తడుపుతారా?" అంది పద్మ. "చవటా అవన్నీ తడపరు. వాటిమీద పసుపునీళ్లేనా, పేడనీళ్ళేనా జల్లుతారు! అంది నాయనమ్మ." అదికాదేపద్మా! తడపటానికి వీలుగాఉన్నవి తడుపుతారు. వీలుగాలేనివి తడపరు. అదీగాక కొన్నింటిని పూర్తిగా తడిపితేగాని శుద్ధి అవ్వ, కొన్నింటిమీద నీళ్లుచల్లితే శుద్ధి, కొన్నింటిని, అదీ, ఇదీ, కూడచెయ్యకుండానే శుద్ధిఅవుతాయి. ఇదేం, పక్షపాతం ఆచారము నాయనమ్మా" అన్నాను అప్పటికి కొంచము ధైర్యముతెచ్చుకుని. అదుగో, నాయనమ్మకి రానేవచ్చింది కోపం, "నువ్వూరుకో, నిన్నెవరుచెప్పమనలేదు ఇదేమిటో కాని యిప్పటికాలం. పిల్లలంతా యింతే. మెట్టవేదాంతాలు, అందుకే కాలంయిల్లా ఏడుస్తోంది" అంటూ మాట్లాడకుండా పడుకుంది. తరవాత అమ్మ నన్ను

(39-వ పేజీ చూడండి)

# నాయనమ్మ

(22-వ పేజీ తరువాయి)

పిల్చుకోప్పడింది.

మర్నాడు సాయంత్రం "లక్ష్మి దెబ్బలు ఎలాగున్నాయో చూచి రండర్రా" అన్నా. బాబోయ్ నాయనమ్మకి తెలిస్తే ప్రాయశ్చిత్తం చేస్తుంది, నే వెళ్లనంటే, నే, వెళ్ళనన్నారిద్దరూ, పిచ్చిపిల్లలు, అనుకున్నా. "పద్మా..." అని ఏమో చెప్పబోతుంటే వినిపించుకోకుండా పోయారిద్దరూ ఆటలోకి. నేను మా డాబా మీదనుంచుని చూస్తున్నా ఆటని. ఇంతలో ఏనాది సుబ్బడువచ్చి తనూ ఆడతా నన్నాడు. "వద్దుబాబు నిన్ను ముట్టుకుంటే మా నాయనమ్మ ప్రాయశ్చిత్తం చేస్తానంది" అందిపద్మ. ప్రాయశ్చిత్తమంటే ఏమిటని అడిగారు పిల్లలు. పద్మా, క్రిష్ణా, ప్రాయశ్చిత్తాన్నిగూర్చి చాల భయంకరంగా వర్ణించారు. పిల్లలంతా భయపడి, వాణ్ణి ఆటలోకిరావద్దు పొమ్మన్నారు. పాపం వాడు బిక్క మొగంవేసుకుని నుంచున్నాడు. పద్మ ఆటలో పరుగెడుతూ సుబ్బణ్ణి ముట్టుకుంది. అది క్రిష్ణ చూచాడు. పద్మ సుబ్బణ్ణి ముట్టుకుందని గట్టిగా అరిచాడు. పద్మ కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. తను సుబ్బణ్ణి ముట్టుకోలేదని వాదించింది, పైగా "క్రిష్ణ, ఆటలో లేడు, అబద్ధాలు చెబుతాడ"ంది, క్రిష్ణ "నేనసలు ఆడన"ని అరుగుమీద కూర్చున్నాడు. ఆట అంతా అయిపోయింది. ఎవరిళ్ళకు వాళ్లు వెళ్ళిపోయారు. పద్మ క్రిష్ణ దగ్గరకొచ్చి "ఒరే, క్రిష్ణా నిన్ను బ్రతిమిలాడుకుంటా కాని, ఈ విషయం, నాయనమ్మతో చెప్పకురా, రేపు నీకు బేడయిస్తా" నంది. వాడు ఒప్పుకున్నాడు "బేడరేపుయివ్వకపోతే చెప్పేస్తా" అని ఒకమారు హెచ్చరించాడు. సరేనని యిద్దరూ యింట్లోకి పోయారు ఏం తెలీనట్లు. ఇదంతా వింటున్న నాకు ఎంతో జాలేసింది. ప్రాయశ్చిత్తానికి భయపడి అబద్ధమాడడానికి తయారయ్యేరు వాళ్లు. చిన్నటికి యివ్వాల్టికి ఎంతతేడా వాళ్ళల్లో. పెద్ద వాళ్లు ఏదో పిల్లల్ని మంచిమార్గంలో పెడుతున్నామని భయపెడుతున్నారు. ఆ భయానికి లొంగి, పసివాళ్లు, అబద్ధాలు చెప్పడం, దొంగతనముచేయడం నేర్చుకుంటున్నారు. అందులోను మా నాయనమ్మలాటివాళ్లు మరీని. పిల్లలకి భయం నేర్పుతున్నామని ఏవో పిచ్చిసంగతులు చెప్పి భయపెడతారు అందుకే వాళ్లు చెడ్డ పనులు నేర్చుకుంటున్నారు. కాని నేనేంచెయ్యను? నేను అస్వతంత్రురాలిని. అందుకే స్త్రీకిస్వాతంత్ర్యం కావాలంటారు. ఇంట్లో మా నాయనమ్మదే పెత్తనం, నాన్నకూడ ఆవిడ మాటకి సమాధానంచెప్పరు. మా నాయనమ్మకి సవ్యంగా చెపితే వినదు. వేళాకోళంగా అంటే కోపం. పోనీ సీరియస్ గా చెప్తే నామాటకి ఎదురు చెబుతున్నారని, నిప్పులేకుండా భగ్గున చలిమంటవేస్తుంది యింట్లో. ఎల్లాగ యిల్లాంటి నాయనమ్మలతో. ★







ఒక గంటలో యౌవ్వనము

**కామ స్తంభన**

ధాతుపుష్టి. సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. విరాళచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును రు. 2-8-0

**మదన మంజరి ఫార్మసీ**

184, బైజా బజారురోడ్డు, మద్రాసు
బెజవాడ—శ్రీనివాస మెడికల్ హాలు, రోడ్డు. రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో.
మెయిన్ రోడ్డు, నెల్లూరు : ఆర్యన్ ఫార్మసీ



## ప్రపంచ ప్రఖ్యాత మద్రాసు నశ్యం

★ నాణ్యతయే దాని ఘనత ★



★ ఒకసారి కొంటే తిరిగి వదలిపెట్టరు ★

నశ్యములలో ఉత్తమమైనది పట్నం నశ్యమే. కాని అత్యుత్తమమైనది, అందరూ కోరునది, కారం, నాణ్యత, సువాసన గలది. **అప్పాదురై నశ్యమే**

**అ. అప్పాదురై ముదలియార్ & సన్**

ఆచారప్పన్ వీధి, పోస్టుబాక్సు నెం. 189, మద్రాసు-1.